# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 4 | నవంబర్ | 2024 | పేజీలు : 17


### శ్రీ భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి



5 లో



## వరంగల్‌ను రెండవ రాజధానిగా

# అభివృద్ధి చేయుటకు చర్యలు

కేంద్రం నుండి అనుమతులు రాగానే వరంగల్ వాసులకు ఎయిర్ పోర్ట్ సేవలు

భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు 158 కోట్లు మంజూరు

చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు చేపడుతాం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మేయర్,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో కలసి భద్రకాళి బండ్, భద్రకాళి చెరువు, మాడ వీధులను పరిశీలించిన మంత్రి పొంగులేటి

వరంగల్ ప్రతినిధి, నవంబర్3 , మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ మహా నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,పి. ప్రావీణ్య లతో కలిసి వరంగల్ నగరం లోని భద్రకాళి బండ్

మిగతా 2లో..

## విద్యా వ్యవస్థ బలోపేతానికి

# ప్రభుత్వం కృషి

సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ను సందర్శించిన మంత్రి సీతక్క ఎంపీ బలరాం నాయక్



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 3 (మేజర్ న్యూస్): పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రము లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్ ను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో సీతక్క సందర్శించారు

మిగతా 2లో..

## సీతంపేటలో ఘనంగా దీపావళి

# బతుకమ్మ వేడుకలు



7 లో



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం

2 లో



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం



హనమకొండ ప్రతినిధి, నవంబర్ 03, తెలంగాణ రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుమార్తె డాక్టర్ నిఖితా రెడ్డి -డాక్టర్ అవినాష్ రెడ్డి వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మడికొండ లోని సత్యసాయి గార్డెన్ లో నిర్వహించిన వివాహ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె వివాహానికి హాజరయ్యేందకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా మడికొండ కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి వి క్రమార్క, మంత్రులకు కలెక్టర్లు పి. ప్రావిణ్య, డాక్టర్ సత్యశారదాదేవి, వరంగల్ పోలీస్ కమిషన్ అంబర్ కిషోర్ ఝా , ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పుష్పగుచ్చాలను అందించి ఘన స్వాగతం పలికారు.

# వరంగల్ ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు చర్యలు

మొదటి పేజీ తరువాయి..

సుందరీకరణ పనులను,భద్రకాళి చెరువు,బొంది వాగు వరద నివారణ పనులను,నిర్మిస్తున్న భద్రకాళి మాడ వీధులను పరిశీలించి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం 158 కోట్లు మంజూరు చేసిందని,బొంది వాగు నాల,భద్రకాళి నాలా, భద్రకాళి క్యాచ్మెంట్ ఏరియా లలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్ ను మంత్రి పరిశీలించి, వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని సమర్ధవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని,ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమం,ఉమ్మడి నిజాంబాద్,ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని,ఈ ఆలయాన్ని భక్తులకు అభిరుచికి అనుకూలంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే 380 విస్తీర్ణం లో ఉన్న చెరువు పూడికతో నిండి ఉందని,కావున పూడిక మట్టి తీసి లోతు పెంచి,నగర ప్రజలకు మంచి నీటి సౌకర్యాలు తీరుస్తామన్నారు. చెరువును కబ్జా చేసిన వారి పై చర్యలు చేపడుతామని అన్నారు. అన్ని విధాల నగర ప్రజలకు చెరువు ను ఉపయోగపడేలా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంత వాసులకు ఎయిర్ పోర్ట్ సేవలు అందుబాటులోకి తీసుకురాన్నుట్లు తెలిపారు.ఓ ఆర్ ఆర్,ఇన్నర్



రింగ్ రోడ్డు ఏర్పాటు లతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు,అండర్ డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర మౌలిక వసతులు కల్పించుటకు ప్రణాళికలను తయారు చేయడం జరిగిందని తెలిపారు.త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళా క్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేయనున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,కుడా పిఓ అజిత్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,ఈఈ లు భీం రావు, సంతోష్ బాబు, సీతారాం, ఇరిగేషన్,కూడా,జిడబ్ల్యు ఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 16 సంవత్సరాల తర్వాత పాఠశాల, వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ఏడు సంవత్సరాల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40% పెంచడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పేదింటి బిడ్డలు వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే వారి దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ఇంటర్నేషనల్ స్థాయిలో ఒకే చోట అందరి విద్యార్థులకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో ముందుకెళ్తుందని తెలిపారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు జీవితంలో ఉన్నత ఆశయాలను వారి కుటుంబ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుకునే లక్ష్యంతో ముందుకెళ్లాలని అన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేదించాలని మంత్రి సీతక్క , స్థానిక మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ మేము వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించామని విద్యార్థులకు గుర్తు చేశారు. వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసించే వారికి ఎన్నో అపోహాలు



ఉంటాయని కేవలం పేదవారు మాత్రమే వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తారు కావచ్చు అని ఒక అనుమానంతో ఉంటారని కానీ నిజానికి వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎన్నో విషయాలు అర్థం చేసుకునే స్థాయి ఉంటుందని దాదాపు 500 మంది విద్యార్థులతో కలిసి ఉండటం వారితో వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క గ్రామాల పరిస్థితిలను చర్చించుకోవడం పట్ల సమాజంపై అవగాహన కూడా పెరుగుతుందని ప్రతి విద్యార్థి దశలో వసతి గృహంలో ఉన్న రోజులు మరుపురాని రోజులుగా ఉంటాయని పేర్కొన్నారు. పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ తాను కూడా వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించానని, వసతి గృహాలలో ఉండే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవిత ఆశయాలను నెరవేర్చుకోవడం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక మంత్రి ధనసరి సీతక్క అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచాలని మాట్లాడడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల వారి యొక్క విద్య సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని, వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను కూడా సాధిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యం లేదని మంత్రి, ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా త్వరలో జిల్లా లోని వసతి గృహాల్లో వేడి నీటి సరఫరా చేయడం కొరకు సోలార్ వాటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ఎంపి, ఎంఎల్ఏ నిధుల ద్వారా సమకూరుస్తమని మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్ లు విద్యార్థినీ లకు హామీ ఇచ్చారు.విద్యార్థినులతో కలసి మంత్రి, ఎంపి, కలక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపిడిఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో జయకృష్ణ ఆస్పత్రి నిర్వాహకుల పూజలు

**కార్తీక దీపోత్సవానికి నూనె, గోశాలకు దాన బస్తాల వితరణ**



గణపురం నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాసో త్సవాలను పురస్కరించుకొని ఆదివారం హనుమకొండ కు చెందిన జయకృష్ణ హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ జగదీష్ బాబు, సౌమ్య బండారి లింగమూర్తి అన్నపూర్ణ, బండారి విజయ్ కుమార్ శ్రీదేవి సాయి దర్శిని కృష్ణ తేజస్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ లతో పాటు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దీపోత్సవానికి నూనెను గోశాలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## దళితులు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం కోసం పాటుపడాలి



చెన్నారావుపేట నవంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వరంగల్ జిల్లా కన్వీనర్ కడారి కుమార్, కో కన్వీనర్ సాదు నర్సింగారావు, ఉసిల్ల దయాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఆగస్టు 1వ తారీఖున సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలు ఎస్సీలను వర్గీకరించుకోవచ్చని ఇచ్చిన జడ్జిమెంట్ రాజ్యాంగ విరుద్ధమని దళితుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ మాల మాదిగలను విడగొట్టడానికి కుట్రలు పన్నుతున్నారని దళితులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను అలాగే రాజ్యాధికారం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం చెన్నారా వుపేట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చెన్నారావుపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. చెన్నారావుపేట మండల కన్వీనర్ గా కడగండ్ల యాకయ్య, కో కన్వీనర్లుగా బొల్లెపల్లి మల్లస్వామి, పోతురాజు నరసయ్య, శీలం శంకర్, సాదు రాజులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కడగండ్ల అశోక్ రావు, ఆశోధ నర్సింగం, పత్రి అశోక్, కారు కరుణాకర్, కంచరదాసు రాజు, కనుకుల శ్రీను, సాలయ్య, బాబు, పత్యం కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ మరియు కాస్మోటిక్స్ చార్జెస్ పెంపు



### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు సైనిక్ స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు

ఖానాపూరరం నవంబర్ 03,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ సైనిక పాఠశాలలో డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపే ఉద్దేశంతో ఆదివారం రోజు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2017 తర్వాత డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరగలేదని ,పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల కారణంగా దాదాపుగా చాలా గురుకులాల్లో విద్యార్థులకు గత కొంతకాలంగా పౌష్టికాహారం అందించడంలో కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయని విద్యార్థులకు తెలిపారు. అయితే మానవతా దృక్పథంతో నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించి నప్పుడే, నాణ్యమైన చదువులు సాధ్యం అవుతాయనే ఆలోచనతో సుమారు 40% డైట్ మరియు కాస్మటిక్ చార్జీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దీపావళి సందర్భంగా విద్యార్థులకు ఒక కానుకగా ప్రకటించడం జరిగింది.ఈ పెంపుదల వల్ల ఇప్పుడు విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం కొంత సులభం అవుతుందని తెలిపారు. ఈ పెంపుదల పట్ల విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,



డిప్యూటీ సీఎం బట్టి విక్ర విక్రమార్క కి, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ నాయక్ కి మరియు గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ కుమార్ ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాయిలు మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# నూతన ఉపాధ్యాయులకు సన్మానం

### నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు

ఖానాపూరం నవంబర్ 03,సూర్య మేజర్ న్యూస్ : అశోకనగర్ గ్రామంలో డిఎస్సి 2024 గ్రామానికి చెందిన యువకులు యువతలు స్కూల్ అసిస్టెంట్ గా జగటి సంపత్, జాడి నరేష్, ఎస్జిటీలుగా సింగరబోయిన శృతి, జాడి రాధా, నిరటి మాధవి, నిరటి కిరణ్, ఎల్ది విజయ్ రాపోలు మురళిరాఘవేంద్ర పోస్టింగ్ లు పొందినవారిని సన్మానించిన తక్కలపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు కట్టుబడి వచ్చిన ఆరు నెలల్లోనే ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అలాగే అశోక్ నగర్ గ్రామంలో ఇంతకుముందు ఏన్నాడు లేని రీతిలో 8 మందికి ఒకేసారి రావడం అందుకు నిదర్శనమని మరియు ఆర్మీ పోలీస్ విభాగాలలో అశోక్ నగర్ గ్రామం నుంచి 75 మంది ఉండడం గొప్ప విషయంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులుఎల్ది శ్రీనువాస్ గౌడ్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని ఎస్సి సెల్ మండల అధ్యక్షులు జాడి అచ్యుత్ అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా, మాజి వార్డ్ మెంబార్ పొనుగోటి ప్రవీణ్, గ్రామ ఉపాధ్యక్షులు బండి సంజీవ కర్ల రాజేందర్



ఈసం నరసయ్య బుర్ర మురళి ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ అధ్యక్షులు కుస మునిధర్ బీసీ సెల్ అధ్యక్షులు ,కదూర్ సారయ్య బొంపెల్లి అనిల్, రసాల రమేష్ ఇరుప లక్ష్మణ్ బుడిగే కొమురయ్య కదూర్ సమ్మయ వజ్ర శ్రావణ్ వేంపల్లి సాయి గట్టి రవి ఓడపెల్లి రాజు అలకుంట రాజు గోనెల మురళి బుడిగే రాజు వట్టం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఆటో యూనియన్ నాయకులు



చెన్నారావుపేట నవంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన వజ్జంతి తులసి-రంజిత దంపతుల కూతురు స్రావిక నూతన వస్త్ర అలంకరణ ఫంక్షన్ కి ఆటో యూనియన్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు బండారి సత్యం, ఉపాధ్యక్షులు సాదు రాజు, కోశాధికారి ఉప్పుల రాజు, కమిటీ సభ్యులు కందికొండ రాజు, కరెడ్ల శివ, జంగిలి ప్రశాంత్, శ్రీధర్, రమేష్, శ్రీను, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.7 వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట నవంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా కాంగ్రెస్ నాయకులు రూ.7 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన పానుగంటి సారయ్య ఇటీవల మరణించినందున అతని కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు రూ.7 వేలు, క్వింటాల్ బియ్యాన్ని ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జినుకల కనుకమల్లు, భాష బోయిన వెంకటేశ్వర్లు, చిప్ప లక్ష్మణ్, చిప్ప ఈశ్వర్, భాష బోయిన బిక్షపతి, మంచోజు వెంకటేశ్వర్లు, బత్తిని వీరన్న, ఎదురబోయిన భద్రయ్య, అబ్బనాపురం నర్సింహచారి, భాషబోయిన రమేష్, కర్రె కుమార్, మంచాల శ్రీనివాస్, రూపిక శ్రావణ్ కుమార్, పోతరాజు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సుజాత విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణకు కాకతీయ మహానంది అవార్డు

హసన్పర్తి, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ నేరెళ్ల వేణు మాధవ్ కళా ప్రాం గణం పబ్లిక్ గార్డెన్ లో అంజలి మీడియా ఫౌం డేషన్, అందరి టీవీ 10వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తు న్న మహనీయు లకు ' కాకతీయ మహానంది- 2024' అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం జరిగింది. చైర్మన్ కామిశెట్టి రాజు ఆధ్వర్యంలో 'కాకతీయ మహానంది'-2024 అవార్డును హసన్పర్తికి చెందిన సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారామ్ కర్ణ కు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, ప్రముఖ స్వామీజీ శ్రీ లక్ష్మీనారాయణ గురూ, భవాని, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ , అనితా రెడ్డి హాజరైనారు. ఆకుతోట శాంతారామ్ కర్ణ గత 30 సంవత్సరాలుగా సుజాత విద్యా నికేతన్ పాఠశాల విద్యారంగం, పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో అనేక పర్యావరణహిత కార్యక్రమాలు, మట్టి వినాయక విగ్రహాల తయారీ, ఉచిత పంపిణీ, గ్రీన్ దీవాలి, గ్రీన్ హోలీ, వాటర్ కన్జర్వేషన్ ప్రోగ్రాం, గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ప్రోగ్రాం, హరితహారం కార్యక్రమం ద్వారా సుమారు 30 వేల మొక్కలు నాటడం, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు గాను గుర్తింపుగా జాతీయస్థాయిలో ఆరు సార్లు పర్యావరణ మిత్ర అవార్డును అందుకోవడం జరిగినది. అంతేకాకుండా ఇద్దరూ రాష్ట్రపతులు శ్రీ ఏపీజే అబ్దుల్ కలాం గారు శ్రీ ప్రణబ్ ముఖర్జీ, ఇద్దరు గవర్నర్లు శ్రీమతి తమ్మిలి సై సౌందర్యం రాజన్, బండారు దత్తాత్రేయ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి శివ రాజ్ చౌహన్, ఐదుగురు కేంద్ర మంత్రులచే అవార్డులను అందుకున్నారు. సుమారు 50 సార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో పాటు 60 వేల బహుమతులు పాఠశాలకు రావడంలో కృషి చేసినందుకు గాను గుర్తింపుగా ఈ 'కాకతీయ మహానంది' అవార్డును ప్రధానం చేస్తున్నట్లుగా అంజలి మీడియా ఫౌండేషన్, అందరి టీవీ ప్రకటించినట్లు తెలిపారు. అవార్డు పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణకి రావడం పట్ల పాఠశాల విద్యార్థులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందించారు.

## మెస్ చార్జీల పెంపుతో 8.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

### ఉత్తర్వులు జారీపై వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం హర్షం



వర్ధన్నపేట అక్టోబర్03(మేజర్ న్యూస్ సూర్య); రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం వల్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు చెందిన 8.50 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులకు, లబ్ధి చేకూరుతుందని, యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం పేర్కొన్నారు. విద్యార్థులకు, సంబంధించిన మెస్ చార్జీలను పెంచుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మెస్ కాస్మొటిక్ చార్జీల పెంపుతో చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు ప్రయోజనం చేకూర నున్నదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం 3 నుంచి 7 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ 950 నుంచి రూ 1330కు పెరిగాయని 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ 1100 నుంచి రూ 1540 కు ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ 1500 నుంచి రూ.2100కు పెరిగాయని కుల్ల యాకాంతం తెలిపారు. కాస్మో టిక్ చార్జీల విషయానికి వస్తే 3 నుంచి 7వ తరగతి విద్యార్థి నులకు రూ 55 నుంచి 175 రూపాయల వరకు 8 నుంచి 10 తరగతి విద్యార్థి నులకు రూ. 75 నుంచి రూ 275కు పెరిగాయని అలాగే 3 నుంచి 7వ విద్యార్థులకు రూ.62 నుంచి 150కు 8 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు. రూ.62 నుంచి 200 రూపాయలు పెంచడం జరిగిందని ఆయన వివరించారు. గత బీఆర్ఎస్ పాలనలో ముఖ్యంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్ల విద్యార్థులకు, మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచకపోగా సకాలంలో నైనా బోధన రుసుములు ఉపకార వేతనాలు అందించలేదని కుల్ల యాకాంతం ఆరోపించారు. భవిష్యత్తుపై విద్యార్థులకు, యువతకు ఆశలు కల్పిస్తూ కేసీఆర్ ప్రకటించిన బంగారు తెలంగాణ భ్రమల తెలంగాణగా మారిపోయిందని బిఆర్ఎస్ ప్రభుత్వ బాధ్యతారహిత్య వైఖరితో విద్యారంగం మునుపెన్నడు లేని విధంగా తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేతకు గురైందని ఆయన విమర్శించారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగానికి సంబంధించిన పథకాల హామీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేయడానికి అడుగులు వేస్తున్నారని అందులో భాగంగానే పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు, సంక్షేమ వసతి గృహల విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచారని కుల్ల యాకాంతం పేర్కొన్నారు. మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మరియు సహచర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

### మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య

### మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు

### ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్



ఖానాపూరం నవంబర్ 03,సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండలంలోని మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమా వేశంలో మండల ముఖ్య నాయకులు పత్తి పంటకు మద్దతు ధరతో పాటు, క్వీటకు రూ 475 బోనస్ చెల్లించాలి హామీలను అమలు చేయకుండా రైతుల ను మోసం చేస్తున్న కాంగ్రెస్ తెలంగాణలో వర్షాల వలన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నది, జాతీయ విపత్తు కింద ప్రకటించి పత్తి రైతును ఆదుకోవాలి.ఈ ఏడాది పత్తి పంట 70 % దిగుబడి తగ్గింది. ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు రైతు పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోవడం జరిగింది.వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలి.సిసిఐ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు, దళారులు రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు.ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా ఉండడం వలన పత్తిలో తేమ శాతం పెరిగిందని వ్యాపారస్తులు పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు దీనితో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులుపండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తానని చెప్పి పత్తి పంటకు బోనస్ ఎగవేయడం జరిగింది. అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సన్నవడ్లకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. దొడ్డు వడ్లు పండించిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తున్నది. రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు ,రుణమాఫీని పూర్తిగా చేయలేదు, రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు.కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వలేదు రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదు. భవిష్యత్తు లో రైతు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాము రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదు.వ్యవసాయ అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకోవడం లేదు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగార్జున్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు ఎస్కే మౌలానా,ఎస్కే మస్తాన్, జాటోత్ బాలు నాయక్, గుడిపూడి నాగేశ్వరరావు, గూగుల్ బాలు నాయక్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, బందారపు శ్రీనివాస్, జాటోత్ రమేష్, లకావత్ ప్రవీణ్ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్,మాజీ సర్పంచులు భూక్య వెంకన్న, సుమన్, పోతరాజు కట్టయ్య సోషల్ మీడియా ఇన్చార్జ్ ముద్దన్గుల సంపత్, అంగిరేకుల నాగరాజు అశోక్ నగర్ యూత్ అధ్యక్షులు నోముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 03, సూర్య న్యూస్: వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవాలయాన్ని తెలంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధివారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. అలయానికి విచ్చేసిన శ్రీనివాస్ రెడ్డి కి ఆలయ ఈఓ శేషుభారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతి ని దర్శించిన అనంతరం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అర్చకులు, వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మ వారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావిణ్య , డాక్టర్ సత్యశారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యెల్లంకి శోభారాణి కిఘన నివాళులు

### అంతిమ యాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ



పరకాల, నవంబర్ 03, సూర్య న్యూస్ , పరకాల మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, మాధురి ఫ్యాన్సీ క్లాత్ స్టోర్స్ యాజమాని యెల్లంకి వీరేష్ సతీమణి యెల్లంకి శోభారాణి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. చైర్ పర్సన్ వెంట కాంగ్రెస్ నాయకులు బండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్లకు వీడని గ్రహణం



### -ఏండ్లు దాటిన అసంపూర్తిగా దర్శనం

### -ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలు

మంగపేట, నవంబర్ 3, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో గల ఎస్సీ కాలనీలో మంజూరు అయిన డబులు బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభం అయి ఏండ్లు కడుస్తున్న అసం పూర్తిగా అవ్వడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2017 మే 18 న రామచంద్రునిపేట గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో నిరుపేద దళితుల ఇండ్లు కొందరివి పూర్తిగా మరి కొందరివి అసంపూర్తిగా కాలిపోవడంతో అప్పటి రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ బాధిత కుటుంబాలను పరామర్శించి అగ్నిప్రమాదంలో ఇండ్లు కాలిపోయిన దళిత కుటుంబాలతో పాటు ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఇండ్లు మంజూరు చేసి కొన్ని రోజులకు నిర్మాణ పనులు చేపట్టారు. కానీ అప్పటి ప్రభుత్వం ఒక్కో ఇంటికి 5 లక్షల 20వేల రూపాయలు వెచ్చించగా అందులో జిఎస్టీ, జనరల్ ట్యాక్స్ పోను 4 లక్షల 60వేల రూపాయలు మాత్రమే ఉంటున్నాయి. దీనితో ఇండ్ల నిర్మాణం పనులకు బడ్జెట్ సరిపోకపోవడం ఓ కారణం అయితే ఆ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించే ఆర్ ఎండ్ బీ ఏఈ ట్రాన్స్ఫర్ కావడం, ట్రాన్స్ఫర్ అయిన ఆర్ ఎండ్ బీ ఏఈ ప్రస్తుతం ఉన్న అధికారులకు పూర్తి డేటా ఇవ్వపోవడం మరో కారణంగా ఇండ్లు అసంపూర్తిగా అయ్యాయని బాధితులు ఆరోపిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంపై సంబంధిత అధికారులతో పాటు పాలకులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ఎవరు పట్టించుకోవడం లేదని బాధితు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణ పనుల పూర్తి చేయాలని కోరుతున్నారు.



**ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**-సప్క కిష్టయ్య బాధితుడు**



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉంటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ఏండ్లు గడుస్తున్నా పనులు మాత్రం పూర్తి చేయడం లేదు. కొన్ని ఇండ్లకి డోర్లు కూడా లేవు మరొకొన్ని ఇండ్లకు బాత్ రూమ్స్ కట్టలేదు అంతేకాకుండా కరెంట్ కనెక్స్ మరియు స్లాబ్ సరిగా పోయక పోవడంతో లీకేజీలతో ఇబ్బం దులు పడుతున్నాము. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న మా ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలి. దయ సూపుండ్రి సార్లు

**-దొడ్డి నరసమ్మ బాధితురాలు**



ఇండ్లు ఇచ్చిండ్రు కానీ పూర్తి చెయ్యలేదు. ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ఎవరు పట్టించు కోవడం లేదు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లలో పిల్లల పాపాలతో ఉండాలంటే ఇబ్బందులు పడుతున్నాము. సార్లు దయ సూపి మా ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోండ్రి.

# కుల గణ సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, నవంబర్ 03 ,సూర్య న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరకాల పట్టణ, మండలం, నడి కూడా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, గణన సర్వేపై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నెల 6 నుండి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చిందని తెలిపారు.కుల గణన దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఒక్కో ఎన్యుమరేటర్ 150 కుటుంబాలను సేకరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్ లకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ సర్వేతోనే సాధ్యమవుతుందని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగు ణంగానే సీఎం రేవంత్ రెడ్డి సర్వే చేయాలని నిర్ణయించారని, ఈ సర్వే దేశంలో ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని, వివిధ కులాలకు చెందిన ప్రతి కుటుంబం, సామాజిక స్థితి, ఆదాయ, సంపద, విద్య, ఉపాది, ఇళ్ల నిర్మాణం, భూమి పైన హక్కులు, రాకీయ ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలను మదింపు చేయడం సర్వే ప్రధాన ఉద్దేశమని అన్నారు. అందుకు తాను నిత్యం ప్రజలతో ఉంటూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ 7 నెలల కాలంలో మొత్తం నియోజకవర్గంలో 101 కోట్ల 79 లక్షల 20వేల432 రూపాయలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. కాకతీయ టెక్స్టైల్ పార్కులో కొత్త కంపెనీలు తీసుక రావడానికి ముఖ్యమంత్రి ఆయా కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించారని తెలిపారు. త్వరలోనే కొత్త కంపెనీలు రాబోతున్నాయని పేర్కొ న్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సామాజిక ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# డెవలప్‌మెంట్ పేరుతో తవ్వేస్తాం ఇష్టా రాజ్యంగా మట్టిని అమ్మేస్తాం

**భారీ వాహనాలతో మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా బడాబాబులు**

**గత కొద్ది రోజులుగా అడ్డు అదుపు లేకుండా సాఫీగా సాగుతున్న మట్టి దందా**

**లక్షలు విలువ చేసే ప్రభుత్వ ఆదాయానికి గండి... మామూళ్ల మత్తులో మునిగి పట్టించుకోని అధికారులు**

**క్వారీల మీద కరువైన మైనింగ్ అధికారుల పర్యవేక్షణ**

**అధికారులు పట్టించుకోకపోవడంతో చెలరేగిపోతున్న క్వారీ యజమానులు**





ఇనుగుర్తి, నవంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామ శివారుణ గల శ్రీనివాస గ్రానైట్స్ క్వారీ డెవలప్మెంట్ పేరుతో మైనింగ్ చేస్తూ భారీ యంత్రాల సహాయంతో మట్టిని త్రవ్వి అవసరమైన వారికి పెద్దపెద్ద ట్రిప్పర్ వాహనాలలో తరలిస్తూ ఒక్కో ట్రిప్పుకు దూరాన్ని బట్టి 3,000 నుండి 4,000 రూపాయలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ లక్షలు విలువ చేసి ప్రభుత్వ సంపదకు గండి కొడుతున్నారు. పట్టపగలే ఇంతలా బహిరంగంగా మట్టి దందా చేస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నారు.మైనింగ్ అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో క్వారీ యజమానులు ఇదే అదునుగా భావించి రోజురోజుకి రెచ్చిపోతున్నారు.మైనింగ్ నిబంధనల ప్రకారం ఏదైనా గ్రానైట్ క్వారీ మైనింగ్ నిర్వహించాలంటే ప్రభుత్వం నుండి ఆ స్థలానికి లీజు తీసుకోవాల్సి ఉంటుంది.అదే విధంగా దీనికి పర్యావరణ శాఖ,అగ్నిమాపక శాఖ,గనుల శాఖ ఇలా వివిధ శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాలి.మైనింగ్ నిర్వహించే క్రమంలో క్వారీ నుండి వచ్చే మట్టిని గాని,రాళ్లను గాని,డస్ట్ వంటి పనికిరాని వ్యర్థ పదార్థాలను సైతం అమ్మాలంటే ప్రభుత్వానికి పన్ను చెల్లించాల్సి ఉంటుంది.సాధారణంగా



గ్రానైట్ క్వారీలు డస్ట్ వంటి వ్యర్థ పదార్థాలను లీజు తీసుకున్న స్థలంలోనే డంపింగ్ చేస్తుంటారు.కానీ అయ్యగారి పల్లి లోని శ్రీనివాస గ్రానైట్ క్వారీ డబ్బుకు అత్యాశపడి వాహనాల ఇంధనాలను ఆదా చేయడం కోసం వేరే వాహనాదారులతో,కాంట్రాక్టర్లతో కుమ్మక్కై డెవలప్మెంట్ పేరుతో మైనింగ్ చేస్తూ అక్రమంగా మట్టిని అమ్ముకుంటూ ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా టోకరా వేస్తున్నారు.స్థానికులు ఫిర్యాదు చేసేంత వరకు మైనింగ్ శాఖ అధికారులు కదలడం లేదు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న గ్రానైట్ క్వారీ లీజును రద్దుచేసి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట నవంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): చిన్నారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన వజ్జంతి తులసి-రంజిత్ దంపతుల కుమార్తె స్రావిక నూతన వస్త్ర అలంకరణ ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, మాజీ ఎంపిటీసీ ఈర్యా నాయక్, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్, చెవ్వ వెంకన్న, బక్కన్న, పోలెపెళ్లి భిక్షపతి, తోట రాము, మాచర్ల ఎల్ల గౌడ్, లక్క విజయ్, లక్కరాజు, కందిక ప్రవీణ్ కుమార్, ఖయాజ్, మైదం రాకేష్, శివ, రాజు, సుమన్, వెంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు అందించి ఇందిరమ్మ ఇండ్లకు

# లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలి

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్




భీమదేవరపల్లి నవంబర్ 3 మేజర్ న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ రేషన్ కార్డులు జారీ చేసిన తర్వాతనే ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది, తద్వారా ఇండ్లులేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరే పరిస్థితి లేదని ఆదివారం ప్రకటిస్తూ వాపోయారు. ఈనెల 6 నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారని లబ్ధిదారుల ఎంపికలో రేషన్ కార్డ్ ప్రామాణికం కాదని తెలిపిన క్షేత్రస్థాయిలో నిరుపేదలకు ఇబ్బందులు తప్పవని అన్నారు. ప్రభు త్వం రేషన్ కార్డు లు లేదా డిజిటల్ కార్డులు అందించిన తర్వాతే లబ్ధిదారుల ఎంపిక చేపడితే నిరుపే దలకు న్యా యం జరుగు తుందని అన్నా రు. ప్రభుత్వ స్థలాల్లో నిరు పేదలు వేసు కున్న గుడిసెలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**ఎస్సీ వర్గీకరణ లేకుండా ఎలాంటి నియామకాలు చేపట్టదు**

**దళితులకు 12 లక్షలు ఇవ్వకుంటే ఉద్యమ కార్యాచరణ**

**వరంగల్ ఇంచార్జి నమిండ్ల క్లైమెంట్ మాదిగ**



గీసుగొండ నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాద్ లోని సుప్రభాత్ హోటల్ లో ఈ నెల 5న జరిగే రాష్ట్ర స్థాయి ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ ఇంచార్జి నమిండ్ల క్లైమెంట్ మాదిగ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ,రాష్ట్రం వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేధసి మోహన్ ఆదేశాలమేరకు సదస్సు నిర్వహించినున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో డా.బి.ఆర్ అంబేద్కర్ సహాయ నిధి క్రింద దళిత కుటుంబాలకు 12 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసే విధంగా ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని,ఇదే డిమాండ్ తో అన్ని జిల్లాల్లో సైకిల్ యాత్రలు, పాదయాత్రలు ఉంటాయని, అందుకు యావత్ మాదిగ జాతి సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పక్షాణ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఎస్సీ ల న్యాయపరమైన ఏబిసిడి వర్గీకరణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి వర్గీకరణ అమలు చేయకుండానే డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో మాదిగ మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రస్తుతం గ్రూప్-1 ఎగ్జామ్స్ నిర్వహించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు ఎలాంటి నియామకాలు చేపట్టరాదని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పక్షణా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఈ సదస్సుకు 33 జిల్లాల నుండి జిల్లా అధ్యాక్షులు,జిల్లా ఇంచార్జిల తో పాటు రాష్ట్ర కార్య వర్గం వరంగల్ జిల్లా నాయకులు మండల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని సధస్సును విజయవంతం చేయాలని తెలంగాణా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇంచార్జి నమిండ్ల క్లైమెంట్ పిలుపునిచ్చారు.

# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు



## మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 3,మేజర్ న్యూస్(సూర్య): రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లిగూడెం గ్రామంలో జై హనుమాన్ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా లావణ్య శిరీష్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగం గా రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాకు దొడ్డు రకాలురు. 2300,సన్నారకాలకు రు. 2320 గిట్టుబాటు ధరతో పాటు సన్నాలకు రు. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మాత్రనే గిట్టుబాటు ధరతో పాటు బోనస్ లభిస్తుందని పేర్కొన్నారు .కావున రైతులు తమ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడుదుల జ్యోతి నర్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు మేడిద భూపాల్ రెడ్డి,పీఏసీ ఎస్



డైరెక్టర్ చట్ల యాకయ్య,పంచాయతి కార్యదర్శి అవినాష్, ఇంచార్జ్ డీపీఎం కవిత, ఏపీఎం కడారి కుమారస్వామి, సీపీఎం గ్రామ కార్యదర్శి యార మోహన్ రెడ్డి,రైతు యార కొమురెల్లి,సీసీ రజని,జై హనుమాన్ గ్రామైక్య సంఘం కమిటీ మెంబర్లు కృష్ణలీల ,స్రవంతి, రజిత,ఇందిర, సుశీల తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ 26 వేల ఆర్థిక సహాయం

శాయంపేట,నవంబర్ 3,( సూర్య న్యూస్ ) : మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన తాళ్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఆదివారం మృతుని ఇంటి వద్దకు వెళ్లి తన కుటుంబ సభ్యులను పరామర్శించి 26 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన పగడ సానుభూతి తెలియజేశారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి,మోరే రాజయ్య, మోర శ్రీను, కూరాకుల రాజు, బుగులు రవి, గాదం సదయ్య, పోలపల్లి అశోక్, వైద్యుల వెంకట్ రెడ్డి, మూలగుండ్ల సందీప్ రెడ్డి, గంగాడు సుధాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కోసరి కట్టన్న,పిట్టల సంజీవయ్య, ఎలమంచి జయపాల్ రెడ్డి, మోర నరేష్, భూక్య శ్రీనివాస్, బల్ల రమేష అల్లే కొమురయ్య, బొడిగ కుమారస్వామి,డాక్టర్ సమ్మయ్య, బోయిన పైడి బత్తిని కుమారస్వామి భయగాని రాజు, దూలం చిన్ని ,మాదారపు అభిలాష్ మాదారపు చిరంజీవి కురాకుల సంతోష్ భయగానికి సాంబయ్య ఎలమంచి ఇంద్రారెడ్డి బోనపల్లి చిన్న రాజరెడ్డి మూలగుండ్ల రాజిరెడ్డి మెతుకు సాంబ రెడ్డి మెతుకు ఆదిరెడ్డి కోసరి సమ్మయ్య లోకల్ బోయిన రాజు సామంతుల సురేష్ టగోగుల రాజిరెడ్డి మాదారం సారయ్య మాదారపు పంగ రాజయ్య శ్రీను మషిక భద్రయ్య తిక్క రమేష రాజయ్య ఉన్నారు.

# సీతంపేటలో ఘనంగా దీపావళి బతుకమ్మ వేడుకలు

హసన్పర్తి, నవంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య) హసన్పర్తి మండలం సీతంపేట గ్రామంలో ఆదివారం దీపావళి బతుకమ్మ వేడుకలు జరిగాయి. సీతంపేట గ్రామానికి చెందిన దళితులైన నేతకాని కులస్తులకు అనాదిగా వస్తున్న ఆచారం. పూర్వీకుల నుంచి నెతకానీ కులస్తులు దీపావళి ప్రారంభం రోజు నుంచి మూడు రోజులపాటు బతుకమ్మ వేడుకలను జరుపుకుంటారు. మొదటి రోజు కేదారేశ్వర వ్రతం చేస్తారు. రెండవ రోజు పురుషుల ప్రత్యేకమైన రోజు. ఈ రోజు రేగడి మట్టితో ఎడ్లబొమ్మ లను తయారుచేసి వాటిని పిండితో తయారుచేసిన అభరణాలను అలంకరిస్తారు. మూడవ రోజున మహిళలు బతుకమ్మను ఘనంగా జరుపుకుంటారు. మహిళలు బతుకమ్మలతో వస్తుండగా వారికి గ్రామస్తులు సంఘీభావం తెలిపారు. చిన్నారులు బాణాసంచా కాల్చి సందడి చేశారు. పురుషులు కోలాటాలు, నృత్యాలతో అలరింపజేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బతుకమ్మలతో వస్తున్న మహిళలకు సంఘీభావం తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. నేతకాని కులస్తులకు ఈ పండుగ ఎంతో విశిష్టమైనది, పవిత్రమైనది అని అన్నారు. అనంతరం మహిళలు చెరువు గట్టుకు వద్దకు వచ్చి బతుకమ్మలను ఒకచోట పేర్చి బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. దీనితో మూడు రోజులుగా సీతంపేటలో జరుగుతున్న దీపావళి వేడుకలు ఆదివారం ఘనంగా



ముగిశాయి. ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.







## సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా మడికొండకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన స్నా వెస్లా




హసన్పర్తి, నవంబర్ 3, మేజర్ న్యూస్( సూర్య): జాతీయస్థాయి సిమ్మర్ పోటీలకు హసన్పర్తి లోని తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన హసన్పర్తి విద్యార్థి కడార్ల స్నా వెస్లా ఎంపికైంది. ఈనెల ఒకటి నుంచి మూడు వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఇందులో తన ప్రతిభ కనబరిచిన అండర్ 19 విభాగంలో 50 మీటర్ల బటర్ఫ్లైలో గోల్ మెడల్, 100 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో సిల్వర్ మెడల్, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ లో బ్రాంచ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా టి ఎస్ ఆర్ జె సి లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హిందూమతి, ఫిజికల్ డైరెక్టర్ నాజర్, హనుమకొండ స్విమ్మింగ్ పూల్ కోచ్ నవీన్ లు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరదన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో క్రీడాకారునికి పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తామన్నారు. ఈనెల 24 నుంచి 30 వరకు గుజరాత్ లో జాతీయస్థాయి పోటీలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన ఇమాన్యుయల్ రాజ్



స్టేషన్ ఘనపూర్, నవంబర్3,మేజర్ న్యూస్(సూర్య):పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కాజీపేట మండలం మడికొండ గ్రామ పరిధిలో గల శ్రీ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర తనయుడు సింగపురం ఇమాన్యుయల్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ నాయకులతో ముచ్చటించారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగాపురం దయాకర్, బిక్షపతి ,రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను

# రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క

### ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాటు పూర్తి

### రైతులకు అందుబాటులోకి రానున్న ధాన్యం గోదాములు



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 3 (మేజర్ న్యూస్): రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రము లోని పాల్ సబ్ పల్లి రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పిఎస్ సిఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్నిఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలామంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని, పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాం లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాంల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్రం వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు పనులు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండే విధంగా చూసుకోవాలని, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్విని యోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఓ సర్దార్ సింగ్, పిఎస్సిఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో ఎన్నికల సమరం

### త్వరలోనే పంచాయతీ ఎన్నికలు




వెంకటాపురం నూగూరు నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డిసెంబర్ నెలలోనే సర్పంచ్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వచ్చే సంక్రాంతి నాటికి గ్రామాలకు కొత్త సర్పంచ్ లు వస్తారని మీడియా చిట్ చాట్ లో వెల్లడించారు.. తెలంగాణలో ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్ల పదవీ కాలం ముగిసింది. దీంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. దీంతో వారి ఆధ్వర్యంలోనే పల్లెల పాలన కొనసాగుతోంది. అయితే.. సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన కొన్ని రోజులకే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. గత రిజర్వేషన్లనే కొనసాగించాలని నిర్ణయించింది.అయితే.. ఎన్నికలు ఆలస్యః౦ అయి స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోతే.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వం భావించింది. అయితే.. పాత రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు నష్టపోతారని ఆయా సంఘాల నేతలు ఆందోళనలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కులగణన నిర్వహించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వం నిర్ణయం మార్చుకుంది. కులగణన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 6 నుంచి కులగణను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ కులగణన నవంబర్ 30తో ముగియనుంది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలను నిర్వహించనుంది రేవంత్ రెడ్డి సర్కార్. సర్పంచ్ ఎన్నికలకు ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ.. భారీ సంఖ్యలో తన అనుకూల వ్యక్తులను గెలిపించుకునే వ్యూహంలో ఉంది.

# పల్లె పాలన పట్టు తప్పుతుంది...!!

### కుంటుపడుతున్న గ్రామ ప్రగతి

### ప్రకృతి వనాలపై పట్టింపు కరువు

### పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేక అధికారులు

తాడ్వాయి నవంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం గత సంవత్సరం జనవరితో ముగియగా ప్రభుత్వం పంచాయితీల పాలన బాధ్యతలను అధికారులకు అప్పగించింది. ప్రతి గ్రామానికి గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారిగా నియమించింది. అధికారులు కార్యాలయానికి పరిమితం అవుతుండడంతో ఉన్నత అధికారుల పర్యవేక్షణలో లేకపోవడంతో పల్లెల్లో పాలన పట్టు తప్పుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణాల మాదిరిగానే పల్లెలోను ఆహ్లాదకరమైన వాతావరణన్ని కల్పించేందుకు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు, మండలానికి ఒక్క బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు.నిర్వహణ లోపంతో అధ్వానంగా మారుతున్నాయి. మండలంలో ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. పంచాయతీలో అధికారుల కొరత లేకుండా ప్రతి గ్రామానికి పంచాయతీ కార్యదర్శులు నియమించారు. అయినా పల్లెల్లో పాలన గాడిలో పడినట్లు కనిపించడం లేదు. గ్రామ ప్రగతి పై తప్పుడు నివేదికలు ఇస్తూ అధికారులు తప్పించుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సర్పంచు ల పదవీకాలం ముగిసిపోయి సంవత్సరం గడుస్తున్న పంచాయితీ పాలనలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రత్యేక అధికారులు తమ శాఖపరమైన వీధుల్లో పల్లెపాలనపై దృష్టి సారించడం లేదని విమర్శలు వస్తున్నాయి.

-- పల్లెప్రకృతి వనాలు...





చాలా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలకు నీటి సరఫరా నిలిచిపోవడంతో పాటు నిర్వాహన లేకపోవడంతో కళతప్పినై ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి పల్లె ప్రజలకు ఆహ్లాదం అందరిని ద్రాక్షగా మారిందని అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి.కొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోయి పల్లె ప్రకృతి వనాలు దర్శనమిస్తున్నాయి.ఉన్నత అధికారులు అడపా దడప మొక్కలు నాటిన సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో చుట్టూ పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పశువులు మొక్కలను ధ్వంసం చేస్తున్నాయి. కొన్నిచోట్ల కొద్దిపాటి మొక్కలను మాత్రమే నాటి పల్లె ప్రకృతి వనాల బోర్డులను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్రాలీ, నీటి ట్యాంకర్ ను అందించింది. దీంతో తడి పొడి చెత్త సేకరణ ,మొక్కలకు నీళ్ల అందించకపోవడం వల్ల వాటి పెరుగుదల మధ్యలోనే ఆగిపోయింది.చాలా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనలు,నర్సరీ పారిశుద్ధ్య నిర్వహణ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రత్యేక అధికారులు పంచాయతీ పాలన పై పట్టించుకోకపోవడంతో పల్లె పాలన కుంటుపడింది.

-- కార్యాలయాలకే పరిమితం..


గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కార్యాలయలకే పరిమితం అవుతున్నారు. దీంతో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు , డ్రైనేజీ,కాలువలు పైపులైన్లు, సిసి రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి.వివిధ శాఖలకు చెందిన మండల అధికారులను గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో వారి శాఖలకు చెందిన పనుల్లో తలముక్కలవుతున్నారు. తప్ప గ్రామాల్లో సమస్యలపై దృష్టి సారించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పాలన గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసింది కానీ ఆశించిన స్థాయిలో ప్రయోజనం కనిపించడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

--- ఎంపీడీవో సుమన వాణి.

పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు ఎండిపోతున్నది వాస్తవమే త్వరలోనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి మొక్కలకు నీరు అందించడం జరుగుతుందని నర్సరీలో పిచ్చి మొక్కలను తొలగిస్తామని తెలిపారు.



## డైట్,కాస్మోటిక్స్ చార్జెస్ పెంపు పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



తాడ్వాయి నవంబర్ 03మేజర్ న్యూస్ సూర్య: డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం బట్టి విక్ర మార్క కి కృతజ్ఞతలు విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 2017 తర్వాత డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరగలేదని ,పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల కారణంగా దాదాపుగా చాలా గురుకులాల్లో విద్యార్థులకు గత కొంతకాలంగా పౌష్టికాహారం అందించడంలో కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయని విద్యార్థులకు తెలిపారు. మానవతా దృక్పథంతో నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించినప్పుడే, నాణ్యమైన చదువులు సాధ్యం అవుతాయనే ఆలోచనతో సుమారు 40% డైట్,కాస్మటిక్ చార్జీలు దీపావళి సందర్భంగా విద్యార్థులకు ఒక కానుకగా ప్రకటించారు.విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం కొంత సులభం అవుతుందని ఈ పెంపుదల పట్ల విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం బట్టి విక్ర విక్రమార్క కి, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ నాయక్,గురుకుల కార్యదర్శి శ్రీమతి సీతాలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డెన్ లక్ష్మి,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గణన పారదర్శకంగా నిర్వహించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సాంబశివ

గోవిందరావుపేట, నవంబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య) : దేశవ్యాప్తంగా చేపట్టిన బీసీ గణన పారదర్శకంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ బీసీ గణన నిర్వహణకు అదనపు బృందాలను కేటాయించాలని సర్వే సమగ్రంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని ఒకటేసారి రుణమాఫీ చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని మధ్య దళారుల నుండి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. అందుకోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు తీగల ఆగి రెడ్డి ,గొంది రాజేష్ కడారి నాగరాజు, గుండు రామస్వామి, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సామ చంద్రారెడ్డి, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, సప్పిడి ఆదిరెడ్డి ,కొటం కృష్ణారావు, క్యాతం సూర్యనారాయణ, మహేందర్, గోపిశెట్టి ఐలయ్య, పిట్టల అరుణ్, సిరిపెల్లి జీవన్ ,రాజు, ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.



# పడమటి గూడెం స్టేజ్ వద్ద సీసీఐ పత్తి మిల్లు కేంద్రాన్ని ఆరంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



నర్సింహుల పేట నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్. ఆదివారం మండలంలోని పడమటిగూడెం స్టేజి వద్ద గల పత్తి మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్. అనంతరం వారు మాట్లాడుతూ 8 శాతం తేమగలిగిన పత్తిని కొలిగేను కేంద్రానికి తీసుకువస్తే 70520రూపాయలకు కొనుగోలు చేస్తారని ఆయన అన్నారు. 12 శాతం తేమ వస్తే 70220 రూపాయలు కొనుగోలు చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాజా మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ గారు.జిల్లా. కొత్త కొమురవెల్లి.మహిళా నాయకురాలు గిర్వాణీ.మండల నాయకులు జానీ పాషా మండల యువజన నాయకులు సంపెట సురేష్ గౌడ్. గున్నేపెల్లి అధ్యక్షులు. మహేందర్ రెడ్డి.ఆగపేట అధ్యక్షులు శేఖర్.మాజీ సర్పంచ్ వెంకన్న. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రఫీ, వీరన్న. రాము తారాసింగ్. చిత్తలూరు వెంకటేశ్వర్లు. చిట్యాల మల్లయ్య.గనగని రమేష్. సుమన్.సోమ లింగయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ శివకుమార్

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 3,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వెనకాల గల సంతోషి క్లినిక్ అండ్ డ్యాయాగ్నస్టిక్ దవాఖానలో ప్రతి నెల రెండవ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడునని న్యూరో వైద్య నిపుణులు డాక్టర్ శివకుమార్ ఎంబీబీఎస్,ఎంసీహెచ్ ఉస్మానియా హైదరాబాద్ వారు తెలిపారు. ఇందులో భాగంగా మెదడు,వెన్నెముక సంబంధించిన సమస్యలు,అలాగే పక్షవాతం మొదలగు సమస్యలు ఉచితంగా చూడబడున్నారు.కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.వివరాలకు (8121212554) నెంబరును సంప్రదించాలని తెలియజేశారు.

## ఘనంగా పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుగొండ నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య)మండలములోని కొమ్మాల ప్రభుత్వ పాఠశాలలో 2011-12 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పాఠశాల రోజుల్లో గడిపిన చిన్న నాటి జ్ఞాపకాలను విద్యార్థులు గుర్తు చేసుకొని ఒకరితో ఒకరు ఆత్మీయతను పంచుకున్నారు. వారికి విధ్యనేర్పిన గురువులను ఈ సంధర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమములో ఉపాద్యాయులు భిక్షపతి, సుదాకర్, కుమారస్వామి,నారాయణ,అనితా రాణి, రామ్ మనోహర్,సుధీర్ బాబు, సునీత దేవి,విద్యార్థులు జే స్వప్న, వి సునీత, టి కొమలత, టి సతీష్, కే వంశీ, జె సతీష్, జె రవి,ఎండి చాంద్, పాషా, ఎస్ త్రినేష్, పి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రేగొండ, నవంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య): రేగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని రైతు వేదికలో సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు చేతుల మీదుగారేగొండ మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. .



# సీఎం మాట నిలబెట్టుకోవాలి



## ఉద్యమకారులకు నెలకు 25 వేల పెన్షన్ తో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

## పార్టీలకతీతంగా ఉద్యమంలో పాల్గొన్నాం

కమలాపూర్ నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు మౌటం సంపత్ కోరారు. కమలాపూర్ మండల ఉద్యమకారుల సమావేశం మౌటం సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీలకు అతీతంగా తెలంగాణ స్వరాష్ట్రమే ధ్యేయంగా అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసులపాలై జైలు గోడలను ముద్దాడమన్నారు. ఉద్యమ సమయంలో కేసుల పాలైన ఉద్యమకారులు ఇంకా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని గుర్తు చేశారు. క్రితం శాసనసభ ఎన్నికల్లో ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ తెలిపిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 9 వ తేదీన శనివారం రోజున ఉద్యమకారుల కార్యచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసులు అయిన వారి వివరాలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీకి తెలియచేయాలని సంపత్ కోరారు. ఈ కార్యక్రమంలో పేరాల సంపత్ రావు, మోకిట ప్రసాద్, తుమ్మ శోభన్ బాబు, శనిగరపు సాంబయ్య, జేరిపోతుల రమేష్, దమ్మల సదానందం, నకిర్త ఓదేలు, దొడ్డపాటి సారయ్య, పాక కుమారస్వామి, కుక్కల రవి, ఇంజపురి రాజేందర్, దేశిని శ్రీనివాస్,దొడ్డిపాటి పోచాలు, జేరిపోతుల లక్ష్మీనారాయణ, మండ అశోక్, గూడూర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన జెగ్గ పద్మ - కృష్ణ దంపతుల కుమార్తె వైష్ణవి నూతన వస్త్రఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆశీర్వదించారు ఈకార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి , మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గ్రామకమిటి అధ్యక్షులు వైనాల వెంకటేష్, ఈర్ల సారయ్య, గంధం ఓదాకార్, చాడ కిష్టస్వామి, కాళ్ల రంగయ్య, సుదర్శన్, విజేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన



గీసుగొండ నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి దూపకుంట లో నూతన సిసి రోడ్లు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నటువంటి తరుణంలో దూపకుంట కు మునిసిపల్ జనరల్ ఫండ్ నిధులతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తరగల ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షులు బరుపట్ల రవి (రఫీద్)ప్రధాన కార్యదర్శి మారపాక నాగరాజు,మాజీ సర్పంచ్ జన్ను కిష్టయ్య,చింతపట్ల యాదగిరి, బరుపట్ల స్వామి,బరుపట్ల శ్రీనివాస్,ఆకుపెల్లి బాబు,ఆకులపెల్లి అరుణ్,అనిశెట్టి వెంకటేశ్వర్లు,రాజనాల ధర్మయ్య,జన్ను మహేష్, పోలేపాక విజయ్,కుసుమ రమేష్,పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరీమాబాద్ లో గ్యార్మి జెండా పండుగ వేడుకలు

వరంగల్ ప్రతినిధి నవంబర్3 మేజర్ న్యూస్(సూర్య): గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కరిమాబాద్ నానమియా తోట వద్ద ఏర్పాటు చేసిన గ్యార్మి జెండా పండుగ ఉత్సవాలకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,డిప్యూటీ మేయర్ మసూద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలను పక్కనబెట్టి సోదరబావం తో మనమందరం కలిసిమెలిసి జీవించాలని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కులమాతాలకు అథితంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కి,సంక్షేమానికి కృషి చేస్తుందని దానికి కావాల్సిన ప్రణాళిక లు సిద్ధం చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు శ్రీమాన్, బస్వరాజు కుమారస్వామి,మత పెద్దలు,మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.






## కార్తీక దీపోత్సవానికి నూనె వితరణ



గణపురం నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 15 శుక్రవారం నిర్వహించే కార్తీక దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన దూలం సంజన తిరుపతి గౌడ్ దంపతులు, మచ్చిక కోమల శంకరయ్య గౌడ్ ,అమల అజయ్ కుమార్ గౌడ్ ,కావ్య శ్రీ ,కిరణ్ కుమార్ గౌడ్ దంపతులు నూనె క్యాన్ లను అందజేశారు. దీపోత్సవానికి నూనెను అందజేసిన దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కుటుంబ కలహాలతో ఉరేసుకొని ఒకరు మృతి



చిట్యాల, నవంబర్ 3, మేజర్ న్యూస్: మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నాంపల్లి తిరుపతి(30) కుటుంబ కలహాల కారణంగా తన ఇంట్లో శనివారం రాత్రి చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఘనపూర్ మండలం అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన సరళ కు గోపాల్ పూర్ గ్రామానికి చెందిన తిరుపతి తో పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక పాప ,ఒక బాబు ఉన్నారు. రెండు రోజుల క్రితం భర్త ఇంటికి తాగి వచ్చి తన అన్నయ్య వివాహానికి తన భర్తకి బట్టలు, పైసలు పెట్టలేదని నువ్వు మీ ఇంటికి వెళ్లి అవి పట్టుకురమ్మని చెప్పగా శనివారం ఉదయం సరళ అమ్మ నాన్న ఊరైన ఘనపూర్ మండలం అప్పయ్యపల్లి గ్రామానికి వెళ్ళింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో తిరుపతి ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడని బామ్మర్ది అయిన సురేష్ కు, భార్య సరళకు ఫోన్ చేసి సమాచారం అందించారు. మృతుడి భార్య నాంపల్లి సరళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.



## మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

### పి ఏ సి ఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్

తాడ్వాయి నవంబర్ 03మేజర్ న్యూస్ సూర్య: మృతుల కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ సంపత్ గౌడ్ అన్నారు.మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు అశోక్ ఆదేశాల మేరకు ఆదివారం మండలలోని మేడారం కాలానికి చెందిన బచ్చలి రామయ్య గారు( 70) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా మృతిని కుటుంబాన్ని పరామర్శించి వారి దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా 50కేజిల బియ్యం ఐదు వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, మాజీ ఎంపిటిసి బత్తిని రాజు గౌడ్,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ అనిల్, సీనియర్ నాయకులు అట్టం సమ్మయ్య,జంగా వెంకట్రాం రెడ్డి,మెండు సంజీవ రెడ్డి,సిద్దబోయిన భోజరావు,కొక్కెర పూర్ణ చందర్,మేడారం యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రానా రమేష్,గజ్జెల నారాయణ, సిద్దబోయిన రవి,బర్ల సంపత్,చర్ప శ్రీకాంత్,కోటే దుర్గ ప్రసాద్ , అట్టం రమేష్,మల్లెల కార్తీక్,గజ్జెల నరేందర్ , గజ్జెల రాకేష్,మండల సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ తదితర పాల్గొన్నారు.

## హరిత ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

### డి ఎం హెచ్ ఓ తో ఫోన్ లో మాట్లాడిన మధు

### జిల్లా ప్రధాన ఆసుపత్రిలో హరితకు పరామర్శ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 03 మేజర్ న్యూస్: కాటారం ఆసుపత్రిలో ప్రసవ వేదనను అనుభవించిన తోట హరిత ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోట హరితను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రసవం కోసం వచ్చిన నిండు గర్భిణీకివైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారకు లైన కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కాటారం మండలా లోనీ దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు లేబర్ రూమ్ లో ఉంచి సరైన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయంపై కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, ఊర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, పంతకాని సడవలి, నరివెద్ది శ్రీను, జక్కు శ్రావణ్ ,వంగళ రాజేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

# కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందని వైద్యం

## వైద్యం అందక శిశువు మృతి

## శిశువు మృతికి కారకులపై కఠిన చర్యలు చేపట్టాలి: పుట్ట మధుకర్

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య అందడం లేదని గతంలో ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ

## ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టిన ప్రాథమిక మండల వైద్యాధికారి



కాటారం, నవంబర్ 03, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాల జిల్లా కాటారం మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం కోసం వచ్చిన గర్భిణీకి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు.ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళలను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో పుట్ట మధు మాట్లాడుతూ కాటారం మండలా లోనీ దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు లేబర్ రూమ్ లో ఉంచి సరైన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రు లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యం మండలం లేదని ప్రశ్నిస్తే బి ఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. మండల వైద్యాధికారి కాంగ్రెస్ కార్యకర్తల పని చేస్తున్నారని విమర్శించారు., ఈ విషయంపై కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, ఊర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, పంతకాని సడవలి, నరివెద్ది శ్రీను, జక్కు శ్రావణ్ ,వంగళ రాజేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే క్రీడా కారునికి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ గడ్, నవంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపికైన క్రీడాకారునికి మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కరాటే క్రీడాకారుడు సార్థక్ కుమార్ ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. జఫర్ గడ్ మండలం, ఓబుళాపురం గ్రామానికి చెందిన సార్థక్ కుమార్ ఈ నెల 6వ తేదీన గోవాలో జరగనున్న అంతర్జాతీయ వరల్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపీకి అయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి పరిస్థితి తెలుసుకున్న ఎంపీ, డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండ, కనకదుర్గ కాలనిలోని వారి క్యాంపు కార్యానికి బాలుడిని పిలిపించి కడియం ఫౌండేషన్ ద్వార ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ.. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా సార్థక్ కుమార్ ను వారు ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఓబులాపురం మాజీ సర్పంచ్ నీరజా రెడ్డి, శివయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోజు ఏం జరిగింది... ఎలా చేశారు

## పరిస్థితిని ముందే ఊహించలేదా

## కాటారం ఆస్పత్రిలో హరిత ఘటనపై జిల్లా అధికారుల విచారణ

## నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తామన్న అధికారులు



భూపాలపల్లి సూర్యప్రతినిధి నవంబర్ 03 మేజర్ న్యూస్: కాటారం మండలం దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరితకు సంబంధించిన ప్రసవ వేదన ఘటనపై ఆదివారం డి ఎం హెచ్ ఓ మధుసూదన్ ఆదేశాలతో జిల్లాప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి రాథోడ్ విచారణ చేపట్టారు.జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ఆరోజు ఏం జరిగింది? ఎలా చేశారని విధుల్లో ఉన్న వైద్యులను సిబ్బందిని విచారించారు. హరిత ప్రసూతి కోసం కాటారం ఆస్పత్రికి వచ్చిన సమయం నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించేంతవరకు జరిగిన పూర్తి వివరాలను వైద్యుల నుండి అడిగి తెలుసుకున్నారు. కాటారం ఆసుపత్రిలో జరిపిన విచారణకు సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామని ఈ సందర్భంగా విచారణ అధికారులు తెలిపారు.



# మహాలక్ష్మికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన మంత్రి కొండ సురేఖ

టేకుమట్ల నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి డికాంపెన్సటేడ్ లివర్ డిసీజ్ తో హైదరాబాద్ బంజారహిల్స్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆదివారం రాత్రి హాస్పిటల్ కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంత రం మహాలక్ష్మి ఆపరేషన్ కు సంబంధించిన వివరాలను హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి లివర్ ట్రాన్స్ ప్లాంట్ కు మొత్తంగా దాదాపు 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని హాస్పటల్ వైద్య బృందం తెలుపగా, తక్షణ ఆర్థిక సహాయం కింద తల్లిదండ్రులకు లక్ష రూపాయలను దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అందజేశారు. మహాలక్ష్మి కుటుంబ సభ్యులకు మీకు అండగా నేనున్నానంటూ మనోధైర్యాన్ని కల్పిస్తూ, భరోసా అందించినట్లు వారు తెలియజేశారు. మహాలక్ష్మి కి చికిత్స నిమిత్తం లక్ష రూపాయలు అందించిన దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు మహాలక్ష్మి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం




## ఘనంగా సీపీఎం తొర్రూరు మండల 5వ మహాసభలు

### జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

తొర్రూరు నవంబర్ 03 మేజర్ న్యూస్( సూర్య)తొర్రూర్ మండలంగుర్తూరు గ్రామం లో జరిగిన సి పి ఎమ్ 5వ జిల్లా మహా సభలు జరిగినాయి. మహాసభ లో సి పి ఎమ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రజల సొమ్మును దేశ సంపదను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గుర్తూరు గ్రామంలో మండల 5వ మహాసభ వై వెంకటయ్య నగర్, పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మ ల ప్రాంగణంలో బొల్లం మమత, మర్క సాంబయ్య, ఉమ్మగాని యాకయ్య, అధ్యక్ష వర్గంగా జరిగిన 5వ మండల మహాసభలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ... పేదల పొట్టలు కొడుతున్నాయని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండటం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజు రోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని వారు విమర్శించారు. పెట్టుబడి దారి అనుకూల ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బిజెపి దేశాన్ని అదోగతి పాలు చేస్తుందని, వారు ఆవేదన వ్యక్తం మోడీ పాలెం పేదల పొట్ట కొట్టి, కార్పొరేట్లకు బొజ్జలు తప్ప పేదల కోసం కాదని వారు అన్నారు. పేదలు నిత్యవసర సరుకుల దారులను అమాంతం పెంచి, అదానికి మాత్రం రుణాలు మాఫీ చేసి వాళ్ళ మెప్పు పొందరని అన్నారు. దేశంలో ప్రజా సమస్యలన్నీ గాలికి వదిలి, ప్రజల్లో చర్చ లేకుండా జమిలి ఎన్నికలు తీసుకువచ్చి ప్రజలను చేసి గందరగోళం చేసి ఓట్లలో భాగమైన వారు అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ..హామీలు అమలు పరచకుండా వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చుడానికి 'హైడ్రా' లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు పరచకుంటే సీపీఎం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభల ప్రారంభ సూచికగా అమరజీవి కామ్రేడ్ పెరమాండ్ల జగన్నాథం స్తూపం దగ్గర పార్టీ సీనియర్ నాయకులు సాయిమల్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, గుణగంటి మోహన్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్, డోనక దర్గయ్య, సోమిరెడ్డి, బంధు నారాయణ, తిలక్ బాబు, నక్క సైదులు, బోర స్వామి, జమ్మల శ్రీను, కొమ్మనబోయిన యాకయ్య, వెంకట్ రెడ్డి, మార్క సుధాకర్, పెరమండ్ల మధుబాబు, నజీర్, జితేందర్ రెడ్డి, తాళ్ళ వెంకటేశ్వర్లు, అఫ్జల్ బీ, మనమ్మ, సరోజన, ఎల్లమ్మ, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.



## జి-మార్ట్ లక్కీడ్రా లో బహుమానం గెలుచుకున్న కొమ్మనబోయిన శిరీష



ఇనుగుర్తి, నవంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని జి-మార్ట్ సూపర్ మార్కెట్లో ఆదివారం లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు.దసరా,దీపావళి పండుగల సందర్భంగా జి-మార్ట్ నిర్వాహకులు వినియోగదారులకు ఉచిత ఆఫర్ ని ప్రకటించి ఎవరైతే వినియోగదారులు వెయ్యి రూపాయలకు పైగా బిల్ చేసారో వారికి ఒక ఉచిత కూపన్ ను ఇచ్చి పండుగ ఆఫర్ ముగియడంతో కూపన్లు అన్ని ఒక డబ్బాలో వేసి ఆదివారం గ్రామ ప్రజల సమక్షంలో జి-మార్ట్ ముందు ఒక చిన్నారితో లక్కీ డ్రాను తీయడం జరిగింది.లక్కీ డ్రా లో గెలిచిన కొమ్మనబోయిన శిరీషకు 14,999/- రూపాయల విలువగల వాషింగ్ మిషన్ ను అందించారు.ఈ కార్యక్రమంలో జి మార్ట్ నిర్వాహకులు రమేష్,రాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలకు అంతరాయం కలగకుండా కులగణన సర్వే నిర్వహించేల విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వాలి

### టిఎస్ యుటిఎఫ్



డోర్నకల్ నవంబర్ 03: మేజర్ న్యూస్ (సూర్య)బోధనాభ్యసన ప్రక్రియకు ఆటంకం కలగకుండా కులగణన సర్వే నిర్వహించాలని డోర్నకల్ మండల టీ.ఎస్ యూ.టీ.ఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివప్రసాదులు కోరారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మాత్రమే డ్యూటీ వేసి ఒకపూట బడి నడిపి మధ్యాహ్నం సర్వే చేయాలనటం ఏమాత్రం ఆచరణ సాధ్యంకాదన్నారు. ముమ్మరమైన వ్యవసాయ పనుల రోజుల్లో పిల్లలను మధ్యాహ్నామే ఇంటికి పంపడాన్ని తల్లిదండ్రులు అంగీకరించారని మధ్యాహ్నం సర్వేకు అనుకూలమైన సమయం కూడా కాదన్నారు ఆసమయంలో కుటుంబ యజమానులు ఎవరూ ఇంటివద్ద ఉండరాన్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో సహా ఎక్కువ మందికి డ్యూటీ వేసి తక్కువ ఇళ్ళను కేటాయించవచ్చన్నారు. కొందరు ఉదయం, మరికొందరు మధ్యాహ్నం వంతులవారీగా సర్వేకు హాజరయ్యేలా చూస్తే బాగుంటుందని నూతన ఉపాధ్యాయుల నియామకంతో ఇప్పుడిప్పుడే పాఠశాలలు కాస్త గాడిలో పడుతున్నాయనుకుంటున్న సమయంలో ప్రాథమిక పాఠశాలలు మూడువారాలపాటు ఒక్క పూటే నిర్వహించాలని ఆదేశించటం విద్యార్థులను చదువుకు దూరం చేయడమేనని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలి డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు తేదీ ఆరవ తేదీన చివరి తేదీ కావున దరఖాస్తు చేయని ఉపాధ్యాయుల వెంటనే చేసుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్సీగా తిరిగి రెండోసారి పోటీ చేస్తున్న అలుగుబెల్లి.నర్సిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల డోర్నకల్ కాంప్లెక్స్ ఎన్నికల ఇన్చార్జీలు,జిల్లా,మండల నాయకులు సోమనబోయిన శ్రీను,శంకర్,ఎస్.కె.అమీన్, సాహెబ్ అలీ,రామకృష్ణ, రాములు,అమీనా,వెంకన్న, గ్రేసమ్మ,సారలమ్మా,లక్ష్మి వరలక్ష్మి,అనిత, బుచ్చయ్య, రాజేశ్వరి,రేణుక,సీతరాములుదస్తగిరి,రాజశేఖర్పాల్గొన్నారు

## దివంగత నేత నూకల నరేష్ రెడ్డి కుటుంబాన్ని

## పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్



డోర్నకల్ నవంబర్ 03: మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల కాలంలో అనారోగ్యంతో స్వర్గస్తులైన దివంగత నేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు నూకల నరేష్ రెడ్డి స్వగృహం పురుషోత్తమాయగూడెం గ్రామంలో శనివారం వారి కుటుంబ సభ్యులు ఆయన సతీమణి నూకల రజిని రెడ్డి, ఆయన కుమారులు నూకల అభినవ్ రెడ్డి, నూకల అనిరుద్ రెడ్డి, ఆయన సోదరులు నూకల నర్సిరెడ్డి లను కలిసిన డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అధినేత నూకల నరేష్ రెడ్డి మన ముందు లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని,ఆయన సేవలు మరువలేమని ఆయన ఆశయాలను తనయుడు అభినవ్ రెడ్డి ముందుకు తీసుకోని వెళ్ళాలని ఆయన వెంట నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నల్లబెల్లి గోపాల్,ఇంజమ్ రామారావు, రాము, బొల్లం ఐలయ్య, నాగళ్ళ శ్రీనివాస్, రెడ్డబోయిన శంకర్, చిత్తలూరి వీరభద్రం, చెక్క నవీన్, బండి గోపి తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ సురేష్, సైదుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం




**ఉద్యమాల ద్వారానే ప్రజలకు న్యాయం చేయగలం**

**బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటం చేయడమే నిజమైన విప్లవోద్యమం**

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అరళీకృష్ణ**

బయ్యారం నవంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలంగురిమెళ్ళ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.కె బాబన్న అధ్యక్షతన సురేష్, సైదులు సంస్మరణ సభ గురిమెళ్ళ గ్రామంలో నిర్వహించారు. దీనికి ముందు కామ్రేడ్ సురేష్ స్మారక స్తూపం పై పార్టీ గ్రామ కార్యదర్శి ఉకే సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంస్మరణ సభలో ముఖ్య వక్తగా సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ, 1993లో సురేష్, సైదులు పార్టీ పనిపై రావిరాల గ్రామం వెళ్లి వస్తుండగా ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో తెల్లవారుజామున 5 గంటలకు మానుకోట శివారులో గల బీసీ కాలనీ వద్ద పోలీసులు మాటుగాసి పట్టుకొని చిత్రహింసలు ఎన్నో పెట్టి ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపారు. ఈ వార్త విన్న ప్రజలు జిల్లా నలుమూలల నుండి వేలాదిగా మానుకోట పట్టణాన్ని చేరుకొని ప్రభుత్వాన్ని పోలీసులకు వ్యతిరేకంగా ఈ బూటకపు ఎన్కౌంటర్ను ఖండిస్తూ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా ఎన్కౌంటర్కు కారకుడైన ఆనాటి డిఎస్పి పై మహిళలు దుమ్మెత్తు పోసి ఉమ్మి వేశారు. ప్రజల ఆగ్రహాన్ని చూసి పోలీసులు వెనకకి వెళ్ళిపోయారు. ఇలాంటి ప్రభుత్వాలు చేపట్టిన ఎన్కౌంటర్లో అనేకమంది విప్లవకారులు బూటకపు ఎన్కౌంటర్లో అమరత్వం పొందాలని ఆయన అన్నారు. ప్రధానంగా తెలంగాణ లోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలు గిరిజనులు ఇతర పేద ప్రజల పక్షాన నిలబడి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది పోడు భూములను కొట్టించి ప్రజలకు పంచిపెట్టారు. విప్లవకారుల ఎడల ప్రభుత్వం నాటినుండి నేటి వరకు అనేక నిర్బంధాలను ప్రయోగిస్తూ ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. అయినా విప్లవకారుల నాయకత్వంలో ప్రజలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకున్నారు. నేటికీ కొన్ని ప్రాంతాలలో ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రజల మౌలిక వసతులపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం రాకముందు అనేక ఆందోళన కార్యక్రమాలు వివిధ రూపాలలో తెలంగాణ సాధన కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నిధులు నియామకాలు నిక్షేపాలు మనయి మనకు దక్కుతాయని నిరుద్యోగ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించిన తెలంగాణ ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. తెలంగాణ రాష్ట్రం వస్తే ఎన్కౌంటర్లు లేని ప్రజాస్వామిక తెలంగాణ వస్తుందని చెప్పినటువంటి పాలకులు తిరిగి అదే నిర్బంధ కాండ ని తెలంగాణ ప్రజలపై కొనసాగిస్తున్నారు. పాలకులు మారిన మారలేని దానిది కండ్ల ముందు కనబడుతుంది. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకపోగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన అన్నారు. కావున ఇప్పటికైనా పాలకులు ప్రజాభిప్రాయాల మేరకు పాలన కొనసాగించాలని ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా అమరుల ఆశయ సాధనకై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాలకు మద్దతివ్వాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్, అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపయ్య, గౌరిమిళ్ళ గ్రామ నాయకులు సమ్మయ్య, నరసయ్య, భద్రయ్య, వీరన్న, వీరక్క, రమణ, అనసూయ, యాకయ్య, జమీలపాల్గొన్నారు...

# ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ఇందిరమ్మ ఇళ్లు గ్రామ సభలోనే పంపిణీ చేయాలి**

**సర్వాపురం టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దండు సుధాకర్**



పరకాల రూరల్ నవంబర్ 3 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలకు చావు లేకుండా గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి గ్రామ సభలోనే ఇండ్లు మంజూరు పంపిణీ చేయాలని నడికుడ మండలం సర్వాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దండు సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులను నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించాలని అన్నారు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లను ఆసరా చేసుకుని అమాయక ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి రాజకీయాలు చేస్తున్నారని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరగకపోతే నిరుపేదల పక్షాన నిలబడి ఒక కార్యాచరణ రూపొందించి నిరుపేదలకు ఇండ్ల పంపిణి లో న్యాయం జరిగే అంతా వరకు ముందు వరుసలో ఉండి పోరాడుతాం అని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,నవంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ఆదివారం జరిగిన ఎలబోయిన ఉమా శ్రీనివాస్ దంపతుల కూతురు సాయి భార్గవి వివాహానికి గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులు సాయి భార్గవి,శివకుమార్ లను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు రవి,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మెట్టు రవీందర్,చాగంటి రాము, పబ్బతి సారంగం,చాగంటి శ్రీను, ముదురుకోల సందీప్,పలుస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పై నుండి పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు





**చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలింపు**

**గీతా కార్మికుడి కుటుంబానికి 10 లక్షల అందజేయాలి**

**ధర్మారం గ్రామ గౌడ సంఘ కుల పెద్దలు డిమాండ్**

పరకాల రూరల్ నవంబర్ 3 మేజర్ న్యూస్: కులవృత్తినే జీవనోపాధిగా ఎంచుకున్న గట్టు మల్లయ్య కుల వృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం తాడిచెట్టి ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కిందపడి తీవ్ర గాయాల పాలు కావడం జరిగింది. వివరాల్లోకి వెళితే నడి కూడా మండలం ధర్మారం గ్రామానికి చెందిన గట్టు మల్లయ్య వయస్సు 54 ఆదివారం సాయంత్రం కులవృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి కళ్ళు తీసి దిగుతుండగా కాలుజారే ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలు పాలు కావడం కాలు విరగడంతో తోటి గీతా కార్మికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం జరిగింది. కులవృత్తినే జీవనోపాధిగా ఎంచుకొని గట్టు మల్లయ్య కుటుంబాన్ని పోషించుకున్న తరుణంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో కాలు విరగడం జరిగిందని ప్రభుత్వం స్పందించి మల్లయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా అందజేయాలని ధర్మారం గ్రామ గౌడ సంఘ కుల పెద్దలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏజెన్సీలో గిరిజనేతరులకు హక్కులు కల్పించాలి

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



కొత్తగూడ, నవంబర్ 03 (మేజర్ న్యూస్ (సూర్య)ఏజెన్సీలో గిరిజనేతరులకు హక్కులు కల్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం డిమాండ్ నగేష్ చేశారు. ఆదివారం రోజున కొత్తగూడ మండలం లోని ఎదుల్లపల్లి గ్రామంలో ఎండి షఫీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షులుముడిమడుగుల మల్లన్న, గిరిజనేతరుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,జాడేనాగోరావ్ ,కర్మన్ కార్ బ్రేజీలాల్, ఎల్. సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఏజెన్సీలో గిరిజనేతరులుఎదుర్కొంటున్న పలు సమస్యల పైచర్చించారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనేతరులు తమ తాతల తండ్రుల కాలం నుండి గిరిజనులతో మమేకమై జీవిస్తున్నప్పటికి రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులు వారు పొందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ఆర్టికల్ 14,19,21 లలో జీవించే హక్కు కల్పించిందని, దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ఎక్కడైనా నివసించవచ్చని అట్టి పౌరునికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి, విద్య, వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. మధ్యలో 1/70 చట్టం, జిఓ 3 తీసుకొచ్చి పూర్వం నుండి నివసిస్తున్న ఏజెన్సీ గిరిజనేతరులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు సమస్యల పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గెలిచిన తర్వాత పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మంత్రి సీతక్కను, ఎంపీ బలరాం నాయక్ లను కోరారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 5వ, 6వ షెడ్యూల్డు ప్రాంతాల్లో ఉన్న గిరిజనేతరులజీవనపరిస్థితులపై అధ్యయనం చేసి ఏజెన్సీలో హక్కులుకల్పించాలనిడిమాండ్ చేశారు. లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దర్ణచౌక్, దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల నాయకులు, రాజేందర్, చెన్నూరు సురేష్ శ్రీనివాస్ ,మల్లయ్య,యాకూబ్ పాషా, కొమురెల్లి,మౌలానా, కర్నాకర్, యాకన్న, తిరుమలేష్,కుమార్, రవి, రాజిరెడ్డి,రంజిత్ కుమార్,బోడ సాయి,వెంకన్న,సంపత్, లింగన్న,సాయి, జంపన్న, రాజు,తదితరులుపాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి






## అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్

బాస్కెట్ బాల్, వుషూ పోటీలను ప్రారంభించిన ఏ డి జె మారగాని శ్రీనివాస్..

కేసముద్రం,నవంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు.కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ 68వ,రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, సెయింట్ జాన్స్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న వుషూ పోటీలలో భాగంగా ఆదివారం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన బాస్కెట్ బాల్,వూషూ పోటీలకు సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీజే శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,ఎంతోమంది విద్యార్థులు క్రీడలలో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు ఏ డీజే మారగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వహకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,బండారు నరేందర్, రావుల మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తో పాటు పలువురు యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



దుగ్గొండి నవంబర్3(మేజర్ న్యూస్) . మండలంలోనినాచినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో30 వసంతాలు పూర్తి చేసుకున్న1993-94 టెన్త్ బ్యాచ్ .పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.. ఆర్థికంగా వెనుకబడిన తోటి సహచరులకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు.

ఈ కార్యక్రమంలోకాసిడి రాజిరెడ్డి, మంద ప్రభాకర్, మహేందర్, ప్రజాత, బాలునాయక్, నెల్లుట్ల భాస్కర్, గొట్టిముక్కల రమేష్, పీరాల రవి, గణేష్, సుజాత, సునీత, రమ, అమ్మ రవి, వెంకటేశ్వర్లు, ఐలయ్య, సాంబయ్య, రాజు, నర్సింహారాములు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కుల గణన చేయడం

# దేశానికే గర్వించదగిన నిర్ణయం






### అన్ని కులవర్గాల సమన్వయం కోసమే ఈ కుల గణన

### కుల గణన సర్వేను విజయవంతం చేయాలి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల రూరల్ నవంబర్ 3 మేజర్ న్యూస్:భారతదేశం మొత్తం వెనుతిరిగి చూసేలా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేయడం దేశానికే ఒక గర్వకారణం అని అన్ని కులవర్గాల సమన్వయం కోసమే ఈ కుల గణన అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆత్మకూరు మండల లోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవుడి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ గణన సర్వే పై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలను చైతన్యం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి కులగణన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నెల 6 నుండి 16 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని అన్నారు.సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్ లకు సహకరించాలని అన్నారు. పరకాల నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోవాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తన మార్క్ చూపించుకోవాలనే తపన తప్ప నాకు ఏ స్వార్థము లేదు అన్నారు.శాసన సభ్యులుగా గెలిచినప్పటి నుండి పరకాల నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పనిచేస్తున్నాను.గత శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మానవతా దృక్పథంతో ఇవ్వాల్సిన సిఎంఆర్ఎఫ్ లో కూడా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడం సిగ్గు చేటు అన్నారు.ఎన్నికల ముందు హడావుడిగా నిధులు లేకపోయినా పనులు మంజూరి చేసినట్టు శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేసారు అని తెలిపారు.సిఆర్ఆర్ క్రింద 30 కోట్ల 20 లక్షల రూపాయలు మరియు ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద 31 కోట్ల 31 లక్షల రూపాయలు, ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద 11 కోట్ల 25 లక్షల రూపాయలు, ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద 6 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పనుల మంజూరికి ప్రతిపాదనలు పంపివ్వడం జరిగిందన్నారు.సిఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు 932 మంది లబ్దిదారులకు 2 కోట్ల 89 లక్షల 64 వేల 500 రూపాయలు చెక్కులను,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 952 మంది లబ్దిదారులకు 9 కోట్ల 53 లక్షల 10వేల 432 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు మరియు మండల సీనియర్ నాయకులు పలు గ్రామాల సీనియర్ నాయకులు సమన్వయ సమితి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్లపల్లి నవంబర్ 3 మే జర్ న్యూస్ (సూర్య )రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మొగుళ్లపల్లి మండల పరిధిలోని రంగాపురం, ఇస్సిపేట, మొగుళ్లపల్లి, ముల్కలపల్లి, కొర్కిశాల, మొట్లపల్లి, మెట్టుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార లిమిటెడ్ - మొగుళ్లపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొ% రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. మొగుళ్లపల్లిలో రేపటి నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా సాగే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమార్ స్వామి, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు , చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, నాయకులు ఎర్రబెల్లి పున్న చంద్రరావు , తక్కలపల్లి రాజు ,మండ రవీందర్ గౌడ్, బొల్ల పల్లి రాములు, సీఈవో అప్పం సాగర్, హరీష్ మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది



### ఎమ్మెల్యే మురళీ నాయక్ ఉసిరి తోటలో 108 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

కేసముద్రం,నవంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య):కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండా గ్రామ పరిధి లోని ఉసిరి తోట లో 108 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ...ఉసిరి తోటలో సామూహిక వ్రతాలు ప్రధానంగా కార్తీక మాసంలో జరిగే ప్రత్యేక పూజలలో ఒక భాగంగా ఉంటాయని,హిందూ సంప్రదాయంలో ఉసిరి చెట్టుకు పవిత్రత, ఆయురారోగ్యం కలిగించే శక్తిగా భావిస్తారని



అన్నారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు చుట్టూ సామూహికంగా ప్రదక్షిణలు చేయడం, వ్రతాలు చేయడం ఒక సంప్రదాయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మానుకోట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఉమ దంపతులతో పాటు డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. కాగా దాసరి ప్రసాద్ వాఖ్యాణంతో కార్యక్రమం ఆధ్యాంతం ఆధ్యాత్మిక భావంతో భక్తులు పారవశ్యం పొందారు. ఈ సందర్భంగా భక్తులకు ఇచ్చిన టికెట్లను డ్రా పద్దతిన గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. అలాగే పది మందికి చీరలందించారు. ఇంకా కార్యక్రమంలో సోమ రత్నశేఖర్, రవీందర్, చౌడవరపు సుధాకర్, పరకాల రవీందర్ రెడ్డి, శ్రీలత,సువర్ణ, ఉష, రాధ, లక్ష్మి, నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## జాగిరి ఐలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్



నెల్లికుదురు నవంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామానికి చెందినజాగిరి ఐలయ్య ఇటీవల అనారోగ్యంకారణంగా మృతి చెందడంతో ఆదివారంగ్రామ ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ వారి కుటుంబ సభ్యులు శ్రీకాంత్ ను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షులు చివర్ల కొమురయ్య, ఉపాధ్యక్షులు బొంతలి యాకయ్య, కరుణాకర్, చెట్ల సంతోష్, శేఖర్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.